24.12.2022
పులివెందుల, వైయస్సార్ జిల్లా

పులివెందుల పర్యటనలో మరోసారి మానవత్వాన్ని చాటుకున్న సీఎం శ్రీ వైఎస్ జగన్

పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్ట్‌లో భాగంగా వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించే క్రమంలో బాధితులను చూసి కాన్వాయ్ ఆపి దిగి నేరుగా వారి సమస్యలను తెలుసుకుని అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసిన సీఎం

షేక్ ఖదీర్

షేక్ ఖదీర్ రాయచోటి ప్రాంతం తన సొంత ఊరని, ప్రస్తుతం పులివెందుల మండలంలో నివాసం ఉంటూ, డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నానన్నారు. అయితే ఇటీవల జరిగిన బైక్ యాక్సిడెంట్‌లో తన కుడికాలు తీసేశారని, జీవనోపాధి కోల్పోయానని, సొంత ఇల్లు కూడా లేదని సీఎంకి విన్నవించారు. స్పందించిన సీఎం తప్పకుండా ఆర్ధిక భరోసా కల్పించేలా ఆదుకుంటామని భరోసానిచ్చారు.

పులివెందుల 7 వ వార్డుకు చెందిన ఆంజనేయులు తన కుమార్తె లావణ్య (13) తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. లావణ్య చికిత్సకు ఎంత ఖర్చయినా సరే ప్రభుత్వమే భరించి పూర్తిగా నయం చేసేలా చర్యలు తీసుకుంటుందని సీఎం ఆ కుటుంబానికి భరోసానిచ్చారు.

సీఎం స్పందనతో బాధిత కుటుంబాలు సంతోషాన్ని వ్యక్తం చేశాయి. తమ సమస్యపై ఇంత త్వరగా ముఖ్యమంత్రి గారు స్పందించడం జీవితాంతం మరువలేమన్నారు.

పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట మల్లేష్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. తన భార్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని, ఇప్పటివరకు నాలుగు లక్షలుపైగా ఖర్చు అయిందని సీఎంకి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన సీఎం ఇకపై పూర్తిగా ప్రభుత్వమే చూసుకుంటుందని భరోసా కల్పించారు.